# పవని నిర్మల ప్రభావతి



## శిక్ష ఎవరికి



'ఆ కుర్రాడితో ప్రారంభమైన పతనం,
లాడ్జీల్లో రిమళించి,
హోటల్ హాస్పిటాయి తెచ్చిందని'
ఆ అమ్మాయి, ఓ పోలీసు ఫీసర్
భార్యతో ఏ రిస్థితుల్లో
ఎందుక చెప్పింది.



"శారదా! ఇలారా! చప్పున తయారవ్వు! నువ్వు చేసిన ఒకానొక ఘనకార్యానికి ఫలితం ఏంవచ్చిందో నీ కళ్లతోనువ్వే చూద్దువుగాని" అన్నారు శ్రీవారు హడావుడిగా లోప లికి వస్తూ.

డాక్టర్ల భార్యలకూ, పోలీసాఫీసర్ల భార్య లకూ పండగలు, పూజలు, సినిమాలు. స దాలు ఉండవు. అవేవైనా మొదలెట్టేసరికి డాక్ర్లకు ఏ ఆపరేషన్నో, పోలీసాఫీసర్లకు ఏ హ కేసో, దోపిడీకేసో తయారైవస్తుంది. అం పండగలకు పూజలకు, సినిమాలకు స లకు అతీతంగా నాలాటి భార్యలు, ఆ భ క్షణంలో రిలాక్సింగ్‌గా ఉండి,. ఎక్కడికే రమ్మంటే, ఆ క్షణమే పండగ, ఆ క్ష పూజ, ఆ క్షణమే సరదా అని భావిస్తారు. ఆమధ స్థితినే అలవర్చుకున్నాను కాబట్టి నిముషాల్లో తయారైవచ్చి కారులో కూ ను. ఒక పెద్దనగర కమిషనర్ శ్రీ రా

వుగారు భార్యాసమేతంగా కారులో బయల్దేరగానే ఏ పిక్నిక్‌కో అని భ్రమపడవచ్చు కొందరు. నేనూ అలాగే ఊహించుకున్నాను కాస్సేపు. అయితే ఆ ఘనకార్యం అన్నదేమిటో బోధపడలేదు. కారు సిటీసెంట్రల్ జైలు ఆవరణలో వెళ్తుంటే ఆశ్చర్యంగా అడిగాను శ్రీవారిని ఇదేమిటి ఈ జైలులో ఏముంది నేను చూడటానికి?

నీవు ఓ చిన్న రచయిత్రివి కూడాను. గుర్తుందా? నీ కథకో మేటర్ కావాల్సి వచ్చిందిప్పుడు. అది గేదర్ చేసుకోవటానికి వచ్చావు. అంతే. అర్థమయిందా? అన్నారాయనగారు నా వేపు సూటిగా చూస్తూ. నాకర్థమైంది నేరస్థులచేత నేరం ఒప్పించటం, ఒక్కోసారి నేరం చెయ్యని వారిని నేరం ఒప్పించటానికి పోలీస్ డిపార్ట్‌మెంట్ తరచూ ఉపయోగించే భాష అది. భార్యనైన నేనూ అందుకు అతీతురాలిని కానట్టుంది ఖర్మ!

జైలు సూపరింటెండెంటు మొదలుకొని వార్డెన్ వరకూ అంతా మమ్మల్ని గౌరవంగా రిసీవ్ చేసుకున్నారు.

నిన్న బ్రోతల్ కేసులలో రెడ్‌హాండెడ్‌గా పట్టుబడిన అమ్మాయిలతో మా శ్రీమతి ఇంటర్వ్యూ చేస్తారు ఆవిడ కథకోసం. మీ పర్మిషన్‌తో వారిలో ఒకరిని మా వెంట మా బంగళాకు పిల్చికెళతాం. నా వ్యక్తిగత పూచీమీద, మరలా ఓ గంటలో ఆ అమ్మాయిని తెచ్చి, ఇక్కడే దిగబెడతాను, మీకు ఏ ఇబ్బందీ కలగకుండా! అన్నారు శ్రీవారు జైలు సూపరింటెండెంట్‌తో.

"మార్– మార్"! అంటూనే సూపరింటెండెంట్ మమ్మల్ని బ్రోతల్ కేసులకు సంబంధించిన అమ్మాయిలున్న ఓ విశాలమైన హాలు లాటి సెల్ దగ్గరకు పిల్చికెళ్లారు. పది పన్నెండు మంది మధ్యవయసు వ్యభిచారిణులున్నారక్కడ. అందరికందరిలో వారి చేదు జీవితాల తాలూకు విషం, అగ్నివలన ఛాటుతేలి మోటుతేలి ఉన్నారు. అటు యవ్వనం పూర్తిగా వదలని, ఇటు కౌమారదశ దాటని చిన్న వయసులోనూ కొందరు అందంగానే ఉన్నారు. శారీరకంగా మానసికంగా ఏ ఇంటరాగేషనో అనుకున్నారో ఏమో మా వేపు బెదురుగా చూశారు క్షణకాలం. మా వెంట వచ్చిన కానిస్టేబుల్ కమిషనర్ బాబుగారు మేడంగారు. నమస్కారం పెట్టండి! అంది. యాంత్రికంగా నమస్కారం పెట్టారు. మా శ్రీవారు నన్నిక్కడికెందుకు పిల్చుకొచ్చినట్లు? నేను ఇప్పుడు ఏం కథ వ్రాయబోతున్నాననీ! మా పెళ్లయిన కొత్తల్లో ఆయనగారు ఎ.ఎస్.పి.గా, డి.ఎస్.పి.గా మారిన రోజులలో ఏవో కొన్ని కథలు వ్రాశాను. అవి కొన్ని అచ్చు అయ్యాయి పత్రికలలో. కొందరు ఎడిటర్స్, సబ్ ఎడిటర్స్ పర్సనల్‌గా మా బంగళాకు వచ్చి నన్ను అభినందించి మంచి కథలు వ్రాసి తమ పత్రికలకు పంపమని కోరేవారు. నాకు అలా ఉద్యోగరీత్యా ఉన్న జిల్లాలలో రచయిత్రిగా సన్మానం కూడా చేశారు. నాకు చాలా గర్వంగా ఉండేది. కానీ ఓ మారు నాకే నచ్చని ఓ కథకు సన్మానం ఏర్పాటు చేసినప్పుడు ఆశ్చర్యపోయాను. ఆనాడు శ్రీవారు నాకో నిజం చెప్పారు. శారదా మంచి చేయి తిరిగిన రచయిత రచయిత్రుల కథలతో పోల్చుకుంటే నీ కథలలో ఏ సాహిత్యపు విలువలూ లేవు. కానైతే నీవు నా భార్యవు. ఒక పెద్ద పోలీసాఫీసరు భార్యగా నిన్ను ఏదో ఓ సాకుతో సన్మానించి, తద్వారా నాతో పరిచయం, సాన్నిహిత్యాలు పెంపొందించుకొనే పద్ధతుల్లో భాగం ఇది! ఈ దేశంలో భర్త హోదా, పలుకుబడి, పర్సుబరువును బట్టి భార్యల గౌరవాగౌరవాలు పెరగటమూ, తరగటమూ ఉంటాయి సగటుగా!

అంతే! నేనిక కథలు వ్రాయటం తగ్గించేశాను. నాకూ అది నిజమే అనిపించాక అస్సలు వ్రాయలేదు. మరి ఈనాడు నేను కొత్తగా ఏ కథ వ్రాస్తాను. సుమారు పది సంవత్సరాల తర్వాత? అలా ఆలోచిస్తూ ఆ అమ్మాయిల వేపు చూచిన నేను, వారిలో ఒక అమ్మాయి మీద నా దృష్టి కేంద్రీకరింపబడి ఉండి. ఈ అమ్మాయి ఈ అమ్మాయి అన్నాను తడబడ్తూ శ్రీవారితో. ఏవో జ్ఞాపకాలు సుళ్లు తిరుగుతున్నాయ్. నా భావం అర్థమయినదానిలా ఆ అమ్మాయి తలవంచుకుంది. చప్పున శ్రీవారు మహిళా కానిస్టేబిల్‌కేసి తిరిగి ఈ అమ్మాయిని అమ్మగారివెంట కారులో పంపండి. ఆమెక్కావలసిన మేటర్ వ్రాసుకున్నాక పంపిస్తారిక్కడికి. మహిళా కానిస్టేబుల్ ఆ అమ్మాయిని వెంటబెట్టుకొని కారులో వెనక సీట్లో కూర్చుంది. నేను ఫ్రంట్ సీట్లో ఎక్కాను. శ్రీవారు నాకిక్కడ కాస్తపనుంది. నువ్వా అమ్మాయితో మాట్లాడి, నీక్కావలసిన మేటర్ తెలుసుకున్నాక, మరల వెంటనే కారులో పంపెయ్ శారదా! అన్నారు. ఆ మాటలలో ఆ చూపులలో ఈ నీ ఇంటర్వ్యూ మరొక వ్యక్తి వినకూడదు సుమా అనే హెచ్చరిక ఉంది.

అలాగే అన్నాను. డ్రైవర్ స్టీరింగ్ ముందు కూర్చుని, కారు స్టార్టు చేశాడు.

నీ పేరు అన్నాను కాస్తంత మెడ వెనక్కి తిప్పి.

మీనా!

మీనాక్షా? ఆశ్చర్యంగా అడిగాను సుజాత కాదా? అనబోయి ఆపుకున్నాను మాట నాలుకమీదనే.

మీనాయే! అంది కర్ట్‌గా.

నాకు తెలిసిన ఓ అమ్మాయి అచ్చు నీలానే ఉండేది. ఆ అమ్మాయి పేరు సుజాత! అన్నాను ఏ భావం పైకి తెలియనివ్వకుండా.

మనిషిని పోలిన మనుషులున్నా, మనిషికీ మనిషికీ ఒక్కో ప్రత్యేక కథ ఉంటుంది మేడమ్! ప్రతి కథా మనం ఊహించుకున్నట్లు మనం వ్రాసేట్లు మాత్రమే ఉండవు. పైగా ప్రత్యేకంగా ఇంటర్వ్యూ చేసి వ్రాసేంత గొప్ప కథలేం కావుమావి! అందా అమ్మాయి కాస్తంత హేళన నిండిన గొంతుకతో! నాకూ కోపం వచ్చింది క్షణకాలం. ఆ రోజు శ్రీవారు నా కథల గురించి కామెంట్‌చేసిన రోజు సుజాత మా దగ్గరే ఉంది. ఇలాగే నవ్వింది. నాకు ఆ రోజూ కాస్తంత కోపం వచ్చిందా పిల్లమీద. తీక్షణంగా చూశాను వెనక్కి తిరిగి. నా కళ్లలో కోపం పసికట్టిన మహిళా పోలీసు, ఆ అమ్మాయి తల మీద తన అరచేత్తో ఛట్టున చరిచి ఎవరితో మాట్లాడుతున్నావో గుర్తుంచుకో! పోలీసు కమీషనర్‌గారి శ్రీమతితో! ఆమెగారు కథకోసం మేటర్‌కోసం నీకు ఇంటర్వ్యూ ఇస్తున్నారు. నీతో ఇంటర్వ్యూ సాకుతో. నిజానికి నీలాటి బజారు సరుకును బంగళా ఆవరణలోనికి రానివ్వటం గానీ, మాట్లాడాల్సిన అవసరంగానీ వారికిలేదు తెలుసా! ఒళ్లు దగ్గర పెట్టుకొని వారడిగే మేటర్ చెప్పు. తల తిక్క జవాబులు చెప్పక! అంది కటువుగా. ఆ అమ్మాయి బిగుసుక్కూర్చుంది సీటులో. అనవసరంగా నా మూలంగా ఆ అమ్మాయిలా దెబ్బతినడం, తిట్లుతినటం బాధ కలిగించింది. ఇక మౌనంగా కళ్లు మూసుక్కూర్చున్నాను. మనసు మాత్రం గత


దృశ్యాలన్నిటినీ సినిమా రీలుగా చూపిస్తోంది.


శ్రీకాకుళం జిల్లాలో శ్రీవారు డిఎస్పిగా పనిచేస్తున్న రోజులవి. తరచూ ఆయనగారికి క్యాంపులుండేవి. నేరాలు, నేరస్థుల్ని పట్టుకోవటం, విచారణ ఇలా సాగిపోయేది ఆయనగారి దినచర్య. అదే ఆయనగారి లోకం. మా ఇద్దరబ్బాయిలు పదేళ్ళలోపు పిల్లలు. ఇద్దర్నీ ఋషీవాలీలోని కాన్వెంటులో చదివిస్తుండటం వల్ల వాళ్ళెప్పుడో సెలవులకు తప్పరారు. బంగళా నిండా నౌకర్లున్నా నా ఒంటరితనం నాకుండేది. ఆ మటుకు బాగా సాంప్రదాయపు బ్రాహ్మణ కుటుంబంలో పుట్టి పెరిగిన నేను, మా నాన్నగారి విశాల దృక్పథంవల్ల బిఎస్‌సి పాసవటమూ, సాహిత్యం, సంగీతంపైన అభిమానం పెంచుకోవటం జరిగింది. కానీ మా పుట్టినింటి సాంప్రదాయపు పూజలు, వ్రతాలు, మడి, ఆచారంలాంటివి నన్నొదల్లేదు. ఒక విధంగా అవే నాకు కాలక్షేపాలు ఈ ఒంటరితనాన్ని ఎదుర్కోవటానికి. వారానికి నాలుగు రోజులు ఏదో ఓ స్పెషల్ పూజ, నెలకోసారి ఓ వ్రతం, ఆ వ్రతం రోజు ఐదారు మంది పేద ముత్తయిదువులను కన్యలను పిలిచి భోజనాలు పెట్టి, తాంబూలాలు ఇచ్చి పంపటంలాంటివి నా దినచర్యలో ఓ భాగం అయిపోయాయి. ఓ పోలీసాఫీసరు భార్యగా, ఇవి చూసేవారికి ఎంతగా తోచినా, మా శ్రీవారికి మాత్రం చాలా నచ్చాయి.

“శారదా! తీరిక సమయాన్ని ఒంటరితనాన్ని, ఎవరినో బాధించటానికో, సాధించటానికో ఉపయోగించే కొందరు అంతర్గత నేర ప్రవృత్తి గల స్త్రీలంటే ఇలాటి పూజలు, వ్రతాలతో కాలక్షేపం చేసుకొనే నీలాటి స్త్రీలు చాలా మేలు. చాలా మందికిది ఛాందసంగా కనిపించినా, ఆ ఛాందసంలో ఓ నియమిత క్రమశిక్షణ, దైవభక్తి, ఆత్మార్పణాభావం ఉన్నాయి. ఒక్కోసారి నేరస్తులు తప్పించుకోవటమూ, ఆ నేరతీవ్రతనిబట్టి, కొందరు అమాయకులను, అనామకులని తెలిసీ ఇంటరాగేట్ చెయ్యటమూ అమాయకంగా నటించే నేరస్తులను గుర్తించటం కోసం కొందర్ని బాధించటమూ మా డిపార్ట్‌మెంట్‌కు తప్పనిసరి. నా తెలిసీ తెలియని కొన్ని పాపాలను నీ ఈ పూజ క్షాళితం చెయ్యాలి మరి అనేవారు.

నాకు పనులలో, పూజలలో, నా మడి ఆచారాల నియమాలలో సన్నిహితంగా వచ్చిన అమ్మాయి సుజాత. సుజాత తండ్రి గోపాలయ్య. తల్లి కామాక్షమ్మ. వాళ్ళకి ఐదుగురాడపిల్లలు, ఒక్కడే కొడుకు. గోపాలయ్యకు ఆయనగారు చెయ్యని నేరానికి, తాలూకాఫీసు గుమస్తాగా సస్పెన్షన్ వచ్చింది. ఇద్దరమ్మాయిలకు పెళ్ళిళ్లు చేశాడాసరికి ఆయన. కానీ ఆ కూతుళ్ళకీ అట్టే చదువులు లేవు. వాళ్ళ భర్తలకీ పెద్ద చదువులు ఉద్యోగాలుకావు పిల్లలతో సంసార భారాలతో ఆ కూతుళ్లిద్దరి కాపురాలూ ఆర్థిక కటకటలోనే ఉన్నాయి. ఆ సమయంలోనే ఆయనగారి ఒక్క కొడుకూ టెన్త్ క్లాస్ నాలుగుమార్లు ఫెయిలయి జులాయిగా తిరగటం ప్రారంభించాడు. ఉద్యోగమూ పోయిందాయన గారికి ఈ షాక్స్ అన్నిటి ఫలితంగా ఆయనకి పక్షవాతంవచ్చి, ఓ కాలు చెయ్యి సగం సగం స్వాధీనం తప్పాయి. కొడుకు తర్వాత కూతుళ్లిద్దరికీ ఎయిత్ క్లాసు చదువుతో ఆగిపోయాయి చదువులు. వాళ్లిద్దరూ కుట్టుమిషన్ నేర్చుకుని, ఓ మిషన్ కొని దాని మీద వచ్చే కొద్దిపాటి ఆదాయంతో తామూ జీవిస్తున్నారా సంసారంలో. ఇక ఆఖరుదైన సుజాత చదువు ఐదో క్లాసుతోనే ఆగిపోయింది. పదహారేళ్ల సుజాత చక్కని పాలరాతి శిల్పంలా ఉంటుంది. ఆ పిల్లే ఏ కలిమిలోనో పుట్టిఉంటే అప్సరసలను తలదన్నే అందంతో సామ్రాజ్యాలను ఒక ఊపు ఊపగలిగేదేమో క్లియోపాత్రాలా! సుజాత తండ్రి గోపాలయ్య ఆ అవిటి చెయ్యి కాలుతోనే, తాను చిన్నప్పుడు నేర్చుకున్న కాస్తంత వేదం సాయంతో, పౌరోహిత్యాలు, ముహూర్తాలు పెట్టడంలాంటివి చేస్తుంటాడు. తల్లి కామాక్షమ్మ గౌరవనీయ కుటుంబాలలో వంటా వార్పులకు వెళ్లి వస్తుంటుంది. సుజాత తన సహజమైన అందంతో, మాటపొందికతో, చనువుతో బాగా సన్నిహితురాలైంది. నా పూజకోసం రోజూ బంగళా ఆవరణలో పూలన్నీ కోసి సిద్ధంచేసేది. నా మడి ఆచారాలకోసం బంగళా బయటవున్న బోరింగ్‌నుంచి మడినీళ్లు తెచ్చిచ్చేది రెండు బిందెలు. నా వ్రతాలు పూజలు టైంలలో కూరలు తరగ్గటం మొదలు వడ్డన వరకూ అన్ని పనులకు సాయంవచ్చేది. సుజాత ద్వారా వాళ్ల కుటుంబ పరిస్థితి అంతా తెలుసుకున్నాన్నేను వాళ్లమీద జాలితో తరచూ సుజాతా వాళ్ళమ్మను వంటకు పిలిచేదాన్ని నోములు వ్రతాల సాకుతో. చీరె, జాకెట్టు పెట్టేదాన్ని. సుజాతకూ ఓ నాలుగు పరికిణీలు, నాలుగు ఓణీలు, నాలుగు జాకెట్లు మంచివి కుట్టించాను. దీని పెళ్లి ఎలా చెయ్యాలో మాకు తోచటంలేదు. కట్నాలిచ్చుకొనే శక్తి మాకులేదు. దీని చదువు చెప్పించే శక్తీలేదు. పౌరోహిత్యాలకు రాళ్లను కదిలించినా వేల వరకూ కట్నాలు అడుగుతున్నారు. ఏం చెయ్యాలో అంటుంటుంది కామాక్షమ్మ. తరచూ. వాళ్ల శిథిలమైన పెంకుటిల్లు మా బంగళాకు దగ్గర్లోనే ఉంది. ఇప్పుడే సుజాతకు పెళ్లేమిటి? పదహారేళ్లకే పెళ్లికేం తొందర అని నేను నచ్చ చెప్పేదాన్ని. కానీ ఆ ఒక్క ఇల్లూ తాకట్టులో ఉందనే తెలుసు నాకూ!

ఓ మారు శ్రీవారితో ఈ సమస్య చర్చించాను. శ్రీవారు బాగా ఆలోచించి అన్నారు. శారదా నేను లంచాలు పుచ్చుకోని సిన్సియర్ ఆఫీసర్నని నీకు. తెలుసు! నా మీద ఇద్దరు





తప  బాధ్యతలు ఎలా తప్పించుకో లం
ఎవ సైనా? బంగళా ఆవరణలో పచార్లు స్తు
న్నా నిద్రపట్టని రాత్రిళ్లు అలా నేను ార్లు
చెయ దం నౌకర్లందరికీ తెలుసు. ఎవరూ శ్ర
ర్య లేదు. హటాత్తుగా నా చూపు స ాత
వా ంటోకి మరలింది. ఒక స్త్రీ ఆ రం
  కేసుతో రోడ్డువారగా వచ్చింది. ఒక
  నామెను కలుసుకున్నాడు. ఇద్ద ఆ
వెన్నెలలో స్ట్రీటులైటు కాంతి తమ మీ వద
కుండా తప్పించుకుంటూ, వడివడిగా డ్డు
వారగా నడుస్తున్నారు నాకు "సిక్స్ ్స"
చెప్పింది. ఆ స్త్రీ సుజాత అనీ, వాడు డు
— సతీష్ అనీ! వాళ్లిద్దరూ పారిపోతు రు.
రైల్వేస్టేషన్‌కో, బస్‌స్టాండ్‌కో వెళ్లాలంటే మా
బంగళా ముందుమంచే రోడ్డు మీదుగా ాలి!

సుజాత లేచిపోతోంది ఆ సతీష్‌తో!

రేపొద్దున సుజాత తల్లిదండ్రులీ పతి
ష ఎలా ఎదుర్కొంటారు? వాళ్ల సాంప్రద ుం
- కొద్దిపాటి ఆర్థిక వనరులు కల్పిస్తున ారో
హిత్యం మాటేమిటి? సుజాతను వాడు పె సం
చేసి వదిలేస్తే ఆ పిల్లగతేమిటి? వాడ ఆ
పిల్లని ఉపయోగించుకుని, మోజుతీరా ఏ
బ్రోతల్ హౌస్‌కో అమ్మేస్తే ఆ అమ్మాయి వి
స్థితేమిటి? కోటి ప్రశ్నలు ఉక్కిరి బిక చే
లాయినన్నా క్షణంలో! ఒక భయంకర ర్మ
చ్యుతి. ఒక ఆడ పిల్ల జీవిత పతనం పా
లనిపించింది. దృఢ నిశ్చయమూ వచ ది.
గబగబా కాపలా కానిస్టేబుల్ 'శీను' దగ్గ గా
వెళ్లి "శీనూ! ఆ వెళ్తున్న వాళ్లిద్దరినీ న
బంగళా దగ్గరకు రాగానే అటకాయించు" ని
చెప్పాను. నేను నా శక్తికొద్దీ ఆ వీధి వీ తా
ప్రతిధ్వనించేలా కేకలుపెట్టాను "దొంగ —
దొరిగలు" అంటూ! మరుక్షణం పోలీస్ వి ్ప
వీధిలోని ఇళ్లల్లో వారంతా ఆదమగా గె
త్తుకవచ్చారు. నా ఊహ కరెక్ట్! సుజాత చే లో
సూట్‌కేసుతో, సతీష్‌తో రెడ్‌హాండెడ్‌గా ట్టు
బడిపోయారు రోడ్డుమీద. సుజాత అ ్న,

నాన్న, జులాయి అన్న, అక్కలుకూడా పరుగె త్తుకవచ్చారు. ఆ కంగారులో సుజాత చేతిలోని సూట్‌కేసు కిందపడింది. ముందస్తుగా సుజాతను చివాట్లువేశాను "నీకు బుద్ధుందా వాడి మాయమాటలు నమ్మి ఇలా లేచిపోతే, ఏ గతి మాతుందో నీకు తెలుసా?" అంటూ. అవమానంతో తలవంచుక నిలబడిన వాళ్లమ్మ, నాన్నలు, అక్కల వెంట ఆ పిల్ల నీ సూట్‌కేసునీ ఇంటికి పంపాను. సతీష్‌ను మాత్రం "మైనరు పిల్లని లేవదీసుకపోతావా? నీ మీద రిపోర్ట్ చేయిస్తాను. జైల్లో వేయిస్తాను. ఉద్యోగం రాకుండా చేస్తాను!" అంటూ తిట్టాను. ఆ టైంలో నేను పోలీస్ ఆఫీసరును కాదనీ, ఆయనగారి భార్యనేననీ - మర్చిపోయాను. అస్తమానం జులాయిలా తిరిగే సుజాత అన్న సతీష్ చొక్కా కాలరు పుచ్చుకొని "ఇక ఈ దారంట నువ్వు కనిపించావో నిన్ను పోలీసులకు పట్టిస్తా" అంటూ అంతెత్తున ఎగిరాడు. చుట్టూరా చేరిన ఎందరో ఉద్యోగులూ, వాళ్ల భార్యలూ అందరికందరూ సతీష్‌నే నానా తిట్లుతిట్టారు నా అండ చూచుకుని.

"సుజాత చేత స్టేట్‌మెంటు ఇప్పించావుంటే, ఇక నీకు ఉద్యోగంరాదు సరికదా, జైలు శిక్షతప్పదు" అని వార్నింగ్ ఇచ్చారు పెద్ద పెద్ద ఉద్యోగులంతా. సతీష్ వంచిన తలెత్తలేదు. నేనే అందర్నీ సర్దిపంపేశాను. ఆ తర్వాత సతీష్ మెల్లిగా తలెత్తి నాకేసి అగ్ని వర్షం కురిపిస్తున్నట్లు క్షణకాలం చూచి, మెల్లగా నడుచుకుంటూ వెళ్లిపోయాడు.

వారం రోజులు సుజాత మా ఇంటికి రాలేదు. నేనూ పిలిపించదల్చుకోలేదు. కానీ పది రోజుల తర్వాత, సుజాత వాళ్ల ఇల్లు అప్పుజరిగి, గొడవెందనీ, వాళ్లు ఇల్లు బాకీవాళ్లకి కట్టి, రాత్రికి రాత్రి ఎక్కడికో వెళ్లిపోయారని తెలిసింది. కనీసం వెళ్లే ముందైనా సుజాత నాతోమాట మాత్రం చెప్పి వెళ్లలేదని చాలా బాధపడ్డాను.

శ్రీవారు క్యాంపునుండి వచ్చాక, ఈ జరిగినదంతా చెప్పాను. నేను చేసిన పనికి ఆయనగారు చాలా సంతోషిస్తారనీ, నన్ను మెచ్చుకుంటారని భావించాను. కానీ, ఆయనగారు తాడి ఎత్తున ఎగిరిపడ్డారు. "ఆ రాత్రి, వాళ్లిద్దరూ అలా వెళ్తుండటం, చూశావనుకో! చూడనట్లూరుకోకూడదా? అంత అల్లరీ చేయటం ఎందుకు? ప్రపంచంలో ఎన్నో నేరాలు, ఘోరాలు జరుగుతుంటాయి. ప్రతిదీ మనం పట్టించుకుని పరిష్కరించగలమా? సుజాతను చదివించే స్థోమతగానీ, పెళ్లిచేసి పంపగల స్థోమతగానీ, వాళ్లవాళ్లకి లేదు. మనమూ ఆ పిల్ల దానికి పెళ్లిచేసి పంపే బాధ్యతవహించలేం.. మరి మనకెందుకే గొడవలన్నీ!"

నాకూ కోపంవచ్చింది. 'ఓ సాంప్రదాయ కుటుంబపు ఆడపిల్ల అలా వెళ్లిపోతుంటే చూస్తూ వూరుకోవటమేనా?" అన్నాను.

"శారదా! నీ సాంప్రదాయాలూ, నియమాలు అన్నీ ఎప్పుడోయ్! ఆర్థిక వనరులు సవ్యంగా వుండీ, అన్నీ సక్రమంగా జరిగిపోతుంటే ఎవరేనా సాంప్రదాయాలూ, క్రమశిక్షణలూ పాటించగలరు! ప్రధానమైన ఆర్థిక స్థితి లేని సుజాతకు అదెలా సాధ్యమనుకున్నావు. అది లేని అమ్మాయిల జీవితకోణం నుంచి ఆలోచించు. సహజమైన వయసుగారడీ, సహజమైన వయసు కోరికలు, అవి తీరేదారి లేదని తెలిసినప్పుడు ఏదీ అసాంప్రదాయమూ, అన్యాయమూ, అనాచారమూ కాదు. సర్లే! చేసిన ఘనకార్యంచాలు. నెలరోజులు నా క్యాంపులు, కేసుల గొడవల నుండి బయటపడి వచ్చాను. — ఇక అవి మర్చిపోవాలి!" ఏమో ఆయనగారి మాటలు నేను లెక్కపెట్టలేదు. సుజాతను మా బాగా పెద్ద విపత్తునుండి కాపాడాను. సతీష్‌లాటి కుర్రాడికి బాగా బుద్ధిచెప్పాను అనుకున్నాను. మాకూ అక్కణ్ణుంచి ట్రాన్స్‌ఫరైంది! శ్రీవారిని పోలీస్ కమిషనర్‌గా ప్రమోట్ చేశారు. మా ఆడబడుచుల పెళ్లిళ్లు, మా పిల్లల చదువులు, మా బడ్జెట్ సర్దుబాట్లు! సిటీ లైఫ్ ఇలా మా సమస్యలలో మా జీవితపు పరుగులో మేం పండిపోయాము. చాలా మార్లు సుజాత గుర్తుకువచ్చి, ఆ జ్ఞాపకాలూ వదిలిపోయాయి కాలక్రమేణా! మరలా ఈ అమ్మాయిని చూస్తుంటే, ప్రత్యేకం శ్రీవారు పిల్చికెళ్లి పరిచయంచేసి నా వెంట పంపిస్తుంటే ఈ అమ్మాయి సుజాతేననే భావం దృఢమైంది.

"అమ్మగారూ! దిగుతారా!" కారుడ్రైవరు కారుడోర్ తీసి హెచ్చరిస్తుండగా ఉలిక్కిపడి, కళ్లుతెరిచి చూశాను. బంగళాముందు కారు ఆగింది. గత ఆలోచనలు తెగిపోయాయి.

మేడమీదకు వెళాం సుజాత, నేను. మహిళా కానిస్టేబిల్ కు టిఫిన్లూ కాఫీ ఇచ్చే ఏర్పాటు నౌకర్లకు చెప్పి, ఆమెను క్రింద వరండాలో కూర్చోమని చెప్పి మరీ పైకివెళ్లాను. సుజాతకు ఫ్రిజ్‌లోనుంచి ఐస్‌క్రీం తీసిచ్చాను.

"నాకిది చాలా ఇష్టం మేడం" అంది నవ్వుతూ. సుజాత ఇలాగే ఇష్టపడేది అప్పుడు. మరో ఐస్‌క్రీం కప్పు ఆ అమ్మాయి ముందు పెడ్తూ, పరిశీలనగా చూస్తూ అన్నాను "నిజం చెప్పు! నువ్వు సుజాతవేకదూ?" అన్నాను

"అవును పిన్నీ! నేను సుజాతనే! వృత్తి రీత్యా పేరుమార్చుకున్నాను. "మీనా" అని. నిన్న బాబాయిగారు నన్నుచూచి, గుర్తుపట్టారేమోనని, తప్పుకున్నాను" అంది ఐస్‌క్రీం రెండో కప్పు తీసుకుంటూ స్థిమితంగా. అవును అదే స్థిమితం, ఇదే లెక్కలేని తనంవుండేవి ఆ రోజుల్లోనూ!

"మరి ఈ వెధవ వృత్తిలోకి నువ్వెందుకు...? నా మాట లెక్కచెయ్యక, ఆ రాత్రి అంతా జరిగినా, మళ్లీ ఆ సతీష్‌గాడితో లేచిపోయావా?' అన్నాను కాస్త కోపంగా! ఫలితం ఇలా జరిగిందమ్మని లోలోపల కాస్త సంతోషిస్తూ.

సుజా నవ్వింది. వెనకటి చనువు, స్నేహం వచ్చాయామెలో ఆసరికి. "సతీష్‌తో మీరు లేచిపోనివ్వలేదు కదా పిన్నీ! ఇక ఆ తర్వాత సతీష్ నాకస్సలు కనిపించలేదు. పోలీస్ కానిస్టేబిల్‌గా జాబ్‌వచ్చి, సి.ఆర్.పి.లో గుజరాత్, పంజాబ్ అలా వుంటున్నాడని ఎవరో చెప్పగా విన్నానంతే!"

"మరి ... మరి నువ్వీవృత్తిలోకి ...?" మాట మధ్యలో ఉండగానే, సుజాత రెండు చేతులూ జోడించి నాకు శిరసా నమస్కరిస్తూ అంది "మీ దయవల్ల పిన్నీ! కేవలం మీదయా, మీ ఆశీర్వాదంవల్ల పిన్నీ!" ఎంత వినయం నటించిందో అంత కటువుగా ఉందా కంఠస్వరం. కంగుతిన్నాను.

"నా దయవల్లా? నా ఆశీర్వాదంవల్ల ఏమిటి నువ్వంటున్నది?"

"ఆరోజు సతీష్‌తో నేను అలా వెళ్లిపోటం, మా ఇంట్లో మా అమ్మ, నాన్న, అన్న, అక్కలు అందరికీ తెలుసుపిన్నీ! నాకు వాళ్లు జన్మలో సాంప్రదాయ సిద్ధంగా మంచి వరుడ్ని తెచ్చి పెళ్లిచేయలేమని తెలుసు. వేలు వేలు కట్నాలు ఇవ్వగలిగీ, ఆడపిల్లకు సాంప్రదాయ చదువు, ఉద్యోగం అన్నీ వుండీ, పెళ్లికాని ముప్పై ఐదేళ్ల వయసుగల కన్యలున్న ఈ దేశంలో, నాకు పెళ్లిచేసి పంపలేమని వాళ్లందరికీ మా బాగా తెలుసు! మా అక్కలకున్న మనోనిబ్బరం, పరిస్థితులకు తలవంచి, జీవితాన్ని ఎండింపజేసుకోగల ధైర్యం, నాకు లేవనీ వాళ్లకి తెలుసు! వాళ్లు కోరిందీ, వాళ్లు ఊహించిందీ, నేనిలా సతీష్‌తో లేచిపోవటం! వాళ్లకి తెలుసునని, లోకానికి, అంటే మీలాటి వాళ్లెవరికీ తెలియకుండా ఉంటే చాలునని. తెలియకూడదని! మిరారాత్రి మా మానాన మమ్మల్ని వెళ్లనిచ్చి వుంటే, మా ఇంటిసీన్ మర్నాడుదయం మరోరకంగా ఉండేది!"

నేను వింటున్నాను. సుజాత చెప్పుకుపోతోంది.

"మా అమ్మనాన్న నేనిలాటి అప్రాచ్యపు పనిచేశానని ఏడ్చి, నన్ను తిట్టి, తామిక ఈ వూళ్లో ఉండలేమని, ఉరేసుకచస్తామని గోలచేసేవారు. ఉరేసుకోనివ్వరు ఎవర్నూ అనీ, ఓదార్చి శాంతింపజేస్తారనీ వారికీ తెలుసు. మా అన్న, మా అక్కలు ఇక జన్మలో ఆ భ్రష్టురాలిని గడపతొక్కనివ్వమని, తామిక ఈ అవమానంతో ఈ వూళ్లో ఉండమనీ శపథం చేసేవారు. ఎలాగూ ఇల్లు తాకట్టులో వుంది. ఆ వారంలో అది బాకీదారులు తీసేసుకుంటారు. మరో ప్రదేశానికి వెళ్లక తప్పదు. నా యోగక్షేమాలు ఎప్పటికప్పుడు ఎవరో ఒకరిద్వారా తెలుసుకొనే వారు! సతీష్‌కు జాబ్‌వచ్చాక, మేమిద్దరం ఏ గురజాత్‌లోనో, పంజాబ్‌లోనో ఉండేవాళ్లం. ఎప్పుడో మా అమ్మా, నాన్నలూ, అక్కలూ, అన్న నన్ను చూడవచ్చేవారు కూడా! కానీ మీరారాత్రి అలా జరగనివ్వలేదు. నా మీద మీకేదో హక్కువున్నట్లు, మమ్మల్ని దొంగల్లా అందరికీ పట్టిఇచ్చి యాదీ చేశారు!" సుజాత రిలాక్సింగ్‌గా సోఫాలో వెనక్కి వాలింది. నాకు శరీరమంతా చెమటలు పడుతుంది వింటుంటే!

"మీకు ఎన్నో పన్లలో ఇంటి మనిషిలా సాయంచేశాను నేను. మీరూ నాకు చిన్న చిన్న వస్తువుల రూపంలో, బట్టల రూపంలో సాయం చేసి ఆ ఋణం తీర్చుకొనే వారు. మన మధ్య వున్నది ఆ బంధుత్వమే! ఆ చనువే! ఆ ఋణమే! కానీ మీరలా అనుకోలేకపోయారు. నా వివాహ బాధ్యత తీసుకోవటానికి శక్తిలేని మీరూ, నా నిండు జీవితాన్ని నేనే రచించుకుంటే, నా తలిదండ్రులకు నచ్చచెప్పుకొని రచించుకుంటే, అడ్డు తగిలారు. పది మందిలో తన కూతురు తనకు తెలిసి లేచివెళ్లిపోతున్నదన్న నిజాన్ని చెప్పుకోలేక, నా సూట్‌కేసులో స్వయంగా మంగళసూత్రపు పసుపుతాడు పెట్టిన మా అమ్మ, మీకోసం, కేవలం మీరు పోగుచేసిన అందరికోసం నన్ను తిట్టి, లాక్కెళ్లింది! నిద్ర నటిస్తున్న వారంతా పరుగుపరుగున వచ్చి, నన్ను లాక్కెళ్లింది. తమ రహస్యం బయటపడకుండా! పాపం! సతీష్! పెద్ద మనసుతో, నా మీది ప్రేమతో, అందరి తిట్లూ, మా అన్న ఉత్తుత్తి అరుపులూ, ఆ తాలూకు అవమానం మౌనంగా భరించారు తప్ప, అందరిలో మా రహస్యం బట్టబయలు చేయలేదు. కానైతే మీరో పెద్ద పోలీసాఫీసరు శ్రీమతిగారు. అతగాడికి ఉద్యోగం రాకుండా చేయగల శక్తి, మీ భర్త ద్వారా మీకుంది. ఆ ఉద్యోగం రాకపోతే, లేకపోతే అతగాడి కుటుంబంలోన్నూ, చెల్లాయిలిద్దరి బాధ్యతా, తల్లిదండ్రి బాధ్యతా తీర్చుకోలేడతగాడు. మీరు ఏ జైల్లోనో వేయిస్తే అతని కుటుంబం సర్వనాశనమౌతుంది! ప్రేమ ఒక్కటే జీవిత పరమావధి కాదు కాబట్టి. ఉద్యోగ సెలెక్షన్ పిరియడ్‌లో ఉన్న అతగాడు మౌనంగా వెళ్లిపోయాడు" సుజాత ఆగింది.

"మరి తర్వాత పెళ్లాడలేకపోయావా?" అన్నాను.

"చెప్పానుగా? అతగాడికీ తల్లీ, తండ్రీ, అన్న, చెల్లెళ్లు అంతావున్నారనీ! ఈ గొడవ జరిగాక, ఇక వాళ్లు అంగీకరించలేదు మా పెళ్లికి. మేమూ ఆ వూరినుంచి వెళ్లిపోయాం కదా?"

"సతీష్ నిన్నలా లేవదీసుకుపోయినా, నీకి దేస్థితి దాపురించివుంటే, నన్నిలా నువ్వు అనగలిగే ధానివి కాదు! అవునా?" అన్నాను నన్ను నేను సమర్థించుకుంటూ.

సుజాత ఆరిందలా నవ్వింది.

"సతీష్ అలా చేసేవాడు కాదు. ఒక వేళ చేసివున్నా, నేను సతీష్‌నే నా భర్తగా భావించి, అతగాడితో గడిపిన మధుర క్షణాలనే నా గుండెల్లో పదిలపరచుకుని, శేషజీవితాన్ని ధైర్యంగా, ఎదుర్కొనేదాన్ని! ఆ కొద్ది మాధుర్యపు జీవితమే నా అర్హతగా, అతగాడి వంచనే నాకు నేను వేసుకున్న శిక్షగా భావించి ఏ విధవలానో, భర్తృపరిత్యక్తలానో, మా అక్కలలా ఏ కుట్టుమిషనో, మా అమ్మలా ఏ వంట పన్లో ఆధారంచేసుకొని బ్రతికేదాన్ని! కానీ మీరు, మీ భర్తగారి ఉద్యోగ హోదాతో, మీకై మీరు నా మీదా, నా జీవితం మీదా తీసుకున్న చనువుతో



చెల్లాయిల పెళ్లిళ్ళ బాధ్యత, మా త ండ్రి బాధ్యత ఉన్నాయని నీకు తెలుసు. మీ అమ్మ నాన్నగార్లూ ఉన్న ఆస్తంతా నా ువుకే వెచ్చించారనీ నీకు తెలుసు. మన ల్లల్ని మంచి చదువులు చెప్పించి పైకితే ంటే మనం చాలా జాగ్రత్తగా మన కుటు ూన్ని ఆర్థికపరంగా బడ్జెట్‌కు అనుగుణంగ గడు పుకు రావాలి. ఈ పరిస్థితులలో సుజ లాటి పిల్లకు అడపా తడపా సాయం చే ుగల మేమో గానీ, ఆ అమ్మాయి పెళ్లి కట్న ాంటి బాధ్యతలు స్వీకరించలేము. మనలాటి వాళ్లు ఆ బాధ్యత స్వీకరిస్తారని తెలిస్తే వాళ్ల వాళ్లు ఆ పిల్లకే ఏ లక్ష కట్నంగానో ఇచ్చి ంజనీ రునో, డాక్టరునో వరునిగా తెస్తామంట . ఆ ఆశలు అలా ఉంటాయి. ఇక చదువు చెప్పి స్తామంటే ఆ పిల్లకి చదువుమీద ట్రస్ట్ లేదుగాక లేదు నేను గమనించాను.

నేనేం జవాబివ్వగలను? అయినా ువు చెబుదామని సెవెన్త్ క్లాసు పుస్తకాలు ప్పిం చాను. రోజా రెండు పూటలా చెప్పేదా . ఓ నెలలో నాకు తగని తలనొప్పి వచ్చింది తప్ప సుజాతకు చదవంటలేదు. తెలుగు చౌ ారు నవలలు తెగ చదవగల సుజాతకు క్లాసు పుస్తకాలమీద ఏమాత్రం ఆసక్తి లేదు. ెక్కా లు కూడా మర్చిపోయింది. ఆమె ువు ప్రయత్నం ఆపాను. సుజాతకు మా ంత్రై బ్రరీలో ఉన్న విశ్వనాథ సత్యన్నారాయ శర త్‌బాబు వగైరా ప్రసిద్ధ కవుల రచ తల పుస్తకాలు చదవమని ఇచ్చేదాన్ని! పట్టు ్లేదే గానీ చదివిన జాడ తెలిసేది కాదు.

నాలో ఎందుకో సుజాతపట్ల ఒకానొ గాఢ మమకారం, చనువు. ఆ చనువుతో డిన హక్కువచ్చాయి. ఓ రోజు మా పని నిషి సుజాత ఎవరో సతీష్ అనే కుర్రాడితో చను వుగా! రహస్యంగా సినిమాలకు వెళ్లివ దని చెప్పగా విన్నాను. సుజాత నడిగాను. అబ్బే అదేం లేదు పిన్నీ! అంది అమాయ ంగా. నమ్మాను. మరలా ఓ నెల తర్వాత నౌ కరొకడు చెప్పాడు అదే విషయం. ఈ ారు సుజాతను చీవాట్లు వేశాను ఇదేం బుద్ధి అని. సుజాత మౌనంగా భరించింది నా తిట్లు మరో మారు ఇలా చేశావంటే మీ అమ్మా నా లని పిలిపించి చెబుతాను అన్నాను. సుజా నా వైపు బెదురుగా చూచించిది క్షణకాలం. జాలి పడ్డాను. శ్రీవారితో చెప్పాను ఈ విషయ ు.

"చెప్పానుగా శారదా! నన్ను బాబాయిగా ర్యూ, నిన్ను పిన్ని అని పిలుస్తున్నంత మాత్రా న, నీకు పనిలో సాయంచేస్తున్నంత మాత్రాన, నువ్వు జాలితో ఆ పిల్లకి కాస్తంత బట్టలూ వగైరా ఇస్తున్నంతమాత్రాన ఆ అమ్మాయి వ్యక్తిగత జీవితంలోకి, సమస్యలలోకీ తలదూ ర్చకు. ఆ హక్కు మనకిలేదు. కారణం ఆమె జీవిత సంపూర్ణబాధ్యత మనం వహించలేము గనుక! ఆ పిల్ల ప్రతి బాధ్యతా నీదనుకొని కొత్త సమస్యలు సృష్టించుకొని బుద్ధబద్దలు కొట్టుకోకు!"

కానీ నాకెందుకో పట్టుదలసడలలేదు. ఆ సతీష్‌తో అలాగే తిరుగుతోంది సుజాత అని బాగా రూఢి అయ్యాక, ఓ రోజు మా బంగా ళాలో కాపలాదారుగా వుండే "శీను" అనే కాని స్టేబుల్ ద్వారా సతీష్‌ను పిలపించాను. ఒడ్డూ, పొడవుగా, చామన ఛాయలో, స్ఫురద్రూపిగా వున్నాడు కుర్రాడు. కానిస్టేబుల్ ట్రైనింగ్ పూర్తయ్యిందట.

"సుజాతతో నువ్వు తరచూ తిరగటం నా కిష్టంలేదు" అన్నాను కటువుగా. సతీగాడు మాట్లాడలేదు.

"కులాలు తీసుకున్నా, నువ్వు సుజాత వాళ్ల కులంకాదు. కులాలులెక్కచెయ్యకపోయినా పదహారేళ్ల సుజాత మైనర్. ఆమెను తప్పుదోవ పట్టించకు" అన్నాను మళ్ళీ.

"వెళ్లొస్తాను" అని వెళ్లిపోయాడు నాకే జవాబూ ఇవ్వకుండానే! నాలో పట్టుదల హెచ్చింది.

ఈలోగా శ్రీవారికి ఏదో గిరిజనుల దొమ్మీ హత్యకేసు తాలూకు గొడవలొచ్చి, ఓ నెలరో జులు ఒకటే క్యాంపులు, ఆ కేసుల ఇన్వెస్టిగే షన్ తాలూకు టెంక్షన్‌లో ఉండిపోయారు.

సుజాతను చివాట్లేసి "సుజాతా! నువ్వు చెడుగా తిరిగితే, నీ అక్కలకిక పెళ్ళిళ్లుకావు. మీ అమ్మా నాన్న అవమానంతో ఆత్మహత్య చేసుకుంటారు. ఎంత జులాయివాడైనా మీ అన్న ఇక తలెత్తుక తిరగలేడు. ఈ సతీష్ ల్లాటి కుర్రాళ్లు ప్రేమ ప్రేమ అని చెప్పి మోసగిస్తారు. నువ్వు లోకం తెలియని పిల్లవు. మోసపోకు. నాకో మాటివ్వు. ఇక వాడితో తిర గననీ" అన్నాను. తలూపింది.

దశమినాటి వెన్నెలరాత్రి ఎంతకీ నిద్రప ట్టలేదు నాకు. మా ఆడబడుచుకు పెళ్లి కుది రిందీ కట్నం యాభైవేలు. లాంఛనాలు ...... పెళ్లి ఖర్చు ... అంతా లక్షకుపైగా అయ్యేట్లుంది. ఈ భారం అంతా శ్రీవారు మొయ్యాలి ...

ఆ అవకాశం ఇవ్వలేదు!"

నాకిదంతా అగమ్యగోచరంగా వుంది వింటుంటే భయంగావుంది.

సుజాత మళ్లీ నవ్వింది. "నేచెబుతున్న దంతా నిజం పిన్నీ! మీ కథలో మీరెలా నన్ను చిత్రీకరించినా ఫర్వాలేదు. కానీ రచయిత్రిగా మీకు ఏమీ తెలియని లోకంపోకడలు చాలా వున్నాయి. ఈ దేశంలో మనిషికో కథ. మనషికో వ్యధ ఉన్నాయి. కేవలం ఒక్క ఆర్థిక సమస్య ఒక్కటే సమస్యకాదు. మీకు జీవితాలని చదవటం రాదు. మీ జీవిత పరిధిలోని మీ స్వంత అనుభవాల దృక్కోణంనుంచి చూచి అందరివీ అవే సమస్యలని ఊహాగానాలు చేస్తారు మీరు. అంచేతే మీ రచనల్లో పసలేదు కేవలం మీ భర్తగారి ఉద్యోగం పలుకుబడితో అచ్చయినవి ఆ కథలు!

పిన్నీ! ఈనాడు ఈ దేశంలో సవ్యంగా సాంప్రదాయ బద్ధంగా పెద్దలందరి ఆశీర్వాద బలంతో, కట్నాలతో పెళ్లిళ్లయిన ఎందరు కన్యల జీవితాలు పూలబాటల్లా సాగుతున్నాయంటారు? డబ్బు ఎక్కువవున్న వరుని భార్యగా ఓ కన్య వాడి సప్తవ్యసనాలనీ భరిస్తోంది పెద్ద బంగళాలో! మధ్య తరగతి కన్య ఎందరి జీవితాలకో ముగింపు వరకట్నపు కిరోసిన్ దహనాలు కాదా? నూటికి ఒక్క ఆడపిల్ల! ఒక్క ఆడపిల్ల మాత్రమే పిన్నీ, మీలా సంతోషకరమైన గృహిణీత్వపు జీవితం గడపగలుగుతోంది వాళ్లంతా తెగిపోయిన వారో. కేవలం కులాంతర మతాంతర వివాహాల వారో కానే కాదు పిన్నీ! మరి నా బ్రతుకు సతీష్‌తో, అంతకంటే అధ్వాన్న మయ్యేదంటారా?"

నేను అవాక్కయిపోయాను! ఐదో క్లాసు చదువుతో ఎక్కాలు, క్లాసు పుస్తకాలు చదవని సుజాత కాదు ఈ అమ్మాయి! నా చదువు, నా డిగ్రీ, నా సాంప్రదాయం, నా జీవితపు విలువలు, ముఖ్యంగా రచయిత్రిగా నా ఊహా దృక్కోణాలనీ మించి ఎదిగి, నన్ను సూటిగా, ధాటిగా ప్రశ్నిస్తున్న ఒకానొక శక్తి స్వరూపిణి! తన ఈ పది సంవత్సరాల జీవితానుభవంతో, మంచి భాష, ఆలోచన పెంచుకున్న మహిళ ఈమె!

చివరగా అడిగాను "మరి ఈ వృత్తిలోకి —"

పడీ పడీ నవ్వింది సుజాత. "అందమూ, ఆకర్షణా వుండి చదువూ, ఆర్థిక వనరులేని ఆడపిల్లకు ఈ మన సభ్య సమాజం ఇస్తున్న బహుమతి పిన్నీ ఈ నా వృత్తి. కొత్త ప్రదేశంలో అమ్మవంటలకు వెళ్తే, ఆమె ప్రక్కన సాయంగా నేనూ వెళ్లాల్సి వచ్చేది! నాన్న పోయారు ఆ సంవత్సరంలోనే! అన్న స్వభావంలో మార్పులేదు. అక్కలిద్దరికీ నేను భారమైపోయాను! ఆ దశలో - ఓ హోటల్ ప్రొప్రైటర్ అమ్మను వంటమనిషిగా తీసుకుని, నన్ను అసిస్టెంటుగా వేసుకున్నాడు. ఆ ప్రొప్రైటర్ గారబ్బాయి — సహజంగా లక్షాధికారి కుర్రాడు. నన్ను తేలికగానే ఆకర్షించాడు. కారణం నాలో, సతీష్‌తో నా ప్రేమ తాలూకు భగ్న వివాహం తాలూకు టెంక్షన్ ఉంది. మా బంధువుల పుణ్యమా అని మీరు ఆ రాత్రి సృష్టించిన సీన్ బాగా ప్రచారమై నన్ను, నా వ్యక్తిత్వాన్ని దూదికంటే తేలికగా చేసివేశాయి. సమాజం దృష్టిలో ఎంత దూరాన్నున్నా అవి గాలితోపాటు ప్రచారంలోకి వచ్చాయి! ఆ సాయం మా బాధ్యతలేని బంధువులంతా చేశారులెండి! ఆ కుర్రాడితో ప్రారంభమైన నా పతనం, లాడ్జిలలో పరిమళించి, బ్రోతల్ హౌస్ స్థాయికి తెచ్చింది. ఇక తర్వాత కథ మామూలే! పోలీసులు, నెలకిన్ని కేసులు కావాలి వాళ్లకి పాపం! రైడింగులు, కోర్టులు, కోర్టులో హాజరు పరచే ముందు జైలు ఆవరణలో ఉంచటం లాటివన్నీ రొటీన్! అలా మొన్న నేను ఓ లాడ్జిలో పట్టుబడగా, ఆ లక్షాధికారి కుర్రాణ్ని బాబాయిగారు ససేమిరా వదల్లేదు పలుకుబడులకు, రాజకీయ వత్తిడులకు లొంగి. బహుశా మీకు ట్రాన్సుఫర్ రావొచ్చు ఈ కారణం వల్ల! నన్ను గుర్తుపట్టారు బాబాయిగారు. గుర్తుపట్టనట్లే వెళ్లిపోయారు. వృత్తిరీత్యా, ప్రవృత్తిరీత్యా ఆయనగారు మహోన్నతులు పిన్నీ! ఈ రోజు మీరొచ్చారు. నాకిది మీ కథ కోసం. మేటర్ కోసం కాదని తెలుసు. ఇప్పుడు చెప్పండి పిన్నీ! ఈ నా జీవితం మీ దయ, మీ ఆశీర్వాదం కాదంటారా? కర్మసిద్ధాంతం చెప్పుకోమంటారా? "నన్ను ఆ పేదరికంలో ఎందుకు పుట్టించావు? ఇంత అందం, ఆలోచనా, ఇచ్చిన నాకు పెళ్లాడే అర్హత ఎందుకివ్వలేదు? ఆ రాత్రి మా పిన్నిని అలా ప్రేరేపించి పరోక్షంగా ఎందుకింత పతనం చేయించావు?" అని దేవుణ్ణి ప్రశ్నిస్తుంటాను ఒక్కోరాత్రి! సమాధానాలు దొరకలేదు ఇంకా!"

నాకు స్పృహ తప్పినట్లౌతుండగా ఫ్రిజ్‌లో నుంచి మంచినీళ్లు తీసుకత్రాగాను.

"ఇక మిమ్మల్ని బాధ పెట్టడం నాకూ ఇష్టం లేదు. నేను వెళ్లొస్తాను పిన్నీ! కథ బాగా వ్రాయండి!" అంది సుజాత. తానే మహిళా కానిస్టేబుల్ దగ్గరకెళ్లింది. 'లేటయితే, వచ్చే వారం లేని కేసు బనాయిస్తారు కాబోలు మీ పోలీసులు. పదండి వెళదాం!" అంది. ఆ కానిస్టేబుల్ నా వేపు చూపించి ఏదో బెదిరించింది.


వాళ్లిద్దరూ వెళ్లిపోయారు కారులో!

నేను అలాగే కూర్చుండిపోయాను. నాకు తలతిరిగిపోతోంది.

నా ఈ నేరానికి నాకు నా భర్త ఓ పోలీసాఫీసరుగా ఏ శిక్ష విధించవచ్చు! మొదటిసారిగా నాకు అర్థమైంది! దొంగతనాలు, దోపిడీలు, స్మగ్లింగ్‌లు, హత్యలు చేసే వాళ్లు మాత్రమే కాదు నేరస్తులు! వాళ్లవి పైకి కనిపించే నేరాలు! శిక్ష వేయబడే నేరాలు! మరి నా ఈ నేరం? ఏ శిక్షాస్మృతిలోకి వస్తుంది?

మేడమెట్లు మీద శ్రీవారి బూట్ల టకటక శబ్దం వినిపిస్తోంది.

*





సహజ సిద్ధ

"ఏమేవ్! త్వరగా బయలుదేరి రమ్మని ఎంత సేపటినుండి పిలవాలి?" చిరాగ్గా అన్నాడు భర్త శ్రీనివాసులు.

"అబ్బబ్బ! ఏంటా తొందర? ఐదు నిముషాల్లో వస్తానని అరగంట నుండి చెబుతున్నా వినిపించు కోకుండా" విసుగ్గా సమాధానమిచ్చింది భార్య పద్మ.

పద్మశ్రీ.